క్లుప్తంగా

కనకదుర్గకు ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

జి.సిగడాం: మండలంలోని పెంట గ్రామంలో కనకదుర్గ అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజులు నిర్వహించారు. ఆలయం నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందించిన దాతలకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డోల రామారావు, డోల నర సయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, సర్పంచ్ పున్నాన అక్కలనాయుడు, ఎంపీటీసీ సభ్యులు మక్క శ్రీనివాసరావు, డబ్బాడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణపతి హోమం



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని ధర్మ శాస్తా దేవాలయంలో అయ్యప్పస్వామి గుడి వద్ద బుధవారం గణపతి హోమం నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, సహస్ర నామార్చనలు జరిగాయి. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఎల్.నందికేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా పందిరి రాట ఉత్సవం



ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మొండేటి వీధిలో శివకామేశ్వర స్వామి ఆలయంలో షిరిడీసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవాలను బుధవారం ప్రారంభించారు. దీనిలో భాగంగా పందిరి రాట ఉత్సవం ఘనంగా జరిగింది. పుణ్యాహ వచనం, మండపారాధన తదితర పూజలు నిర్వహించారు.

అయ్యప్పకు పూజలు



పూజలందుకుంటున్న అయ్యప్పస్వామి

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం క్షీరాభిషేకాలు జరిగాయి. ఆలయ అర్చకులు దేవర కొండ శంకరనారాయణ శర్మ ఆధ్వర్యంలో స్వామికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు రెడ్డి చిరంజీవులు, రాజారావు తదితరులు ఏర్పాట్లు చేశారు.

ఫ్యామిలీ డాక్టర్తో ఆరోగ్య భరోసా



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

జి.సిగడాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా పల్లెప్రజలకు ఇంటి వద్దకే వైద్యసేవలు అందుతున్నాయని జి.సిగడాం వైద్యాధికారి పొన్నాడ హరితాశ్రీ అన్నారు. మంగళవారం పెంట సచివాలయంలో వైద శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం భవానీ, ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఏపీ పీజీసెట్ పరీక్షలు

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రం యూనిట్‌గా విశ్వవిద్యాలయాల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన ఏపీ పీజీసెట్-2023 పరీక్షలు జిల్లాలో రెండు కేంద్రాల్లో ఆన్‌లైన్ విధానంలో జరగుతున్నాయి. బుధవారం ఎచ్చెర్ల శ్రీవేంకటేశ్వరా ఇంజినీరింగ్ కాలేజ్‌లో మొదటి షిఫ్టులో 42 మంది, రెండో షిఫ్టులో 95 మంది, మూడో షిఫ్టులో 73 మంది హాజరయ్యారు. చిలకపాలెం శ్రీశివానీ ఇంజినీరింగ్ కాలేజ్‌లో మొదటి షిఫ్టులో 149 మంది, రెండో షిఫ్టులో 30 మంది హాజరయ్యారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

లావేరు: మురపాక శాఖా గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్‌పై క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు విద్యార్థులకు నైతిక విలువలను వివరించారు. ప్రతిఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహాయకుడు పి.షణ్ముఖరావు పాల్గొన్నారు.

ప్రజాదరణ ఓర్వలేకే విమర్శలు



గోవిందపురంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- సీఎం జగన్‌ను నేరుగా ఎదుర్కొనే ధైర్యం చంద్రబాబుకు లేదు
- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

లావేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నేరుగా ఎదుర్కొనే ధైర్యం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు లేదని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం గోవిందపురం, లుకలాపుపేట, రామునిపాలెం గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వారికి అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు. పార్టీలకు కతీతంగా అర్హులందరికి పథకాలు మంజూరు చేస్తున్న సీఎం జగన్‌కు ప్రజలు మళ్లీ అండగా నిలవాలని కోరారు. సీఎం జగన్‌కు లభిస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక చంద్రబాబునాయుడు, అతని దత్తపుత్రుడు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేక పొత్తులు పెట్టుకోవడం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ విశ్వేశ్వరరావు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, గోవిందపురం పంచాయతీ సర్పంచ్ పిల్లా రాము, ఎంపీటీసీ ఇజ్జాడ రాముడు, మాజీ ఎంపీటీసీలు శటికం రాంబాబు, పల్లి సూర్యనారాయణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మి, పీఆర్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ఎల్.అప్పన్న, కె.అప్పలనాయుడు, బి.శివబాబు, ఏపీఎం ఎం.మాధవీలత, ఏపీఓ ఆర్.సత్యవతి, వైఎస్సార్ సీపీ నాయకులు ఇజ్జు శ్రీను, అదపాక రామారావు, యందవ మూర్తి, బగ్గు రమణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తుందని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ధర్మవరంలో బుధవారం పల్లెపల్లెకు ఎంపీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పేదల బతుకుల్లో వెలుగులు తీసుకువచ్చాయని చెప్పారు. గ్రామాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. వైఎస్సార్ ఆసరా, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ఆసరా, ఇంటి పట్టా, ఇళ్ల మంజూరు వంటి పథకాలను మహిళలకే అందజేస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మళ్లీ అవకాశం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ధర్మవరంలో స్వయం సహాయ సంఘాల మహిళలకు రూ.6.20 కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు మాడుగుల మురళీధర్ బాబా, ఎంపీటీసీ బగ్గు రాజారావు, బొడ్డేపల్లి సుధాకర్, మూగి శ్రీరాములు పాల్గొన్నారు.

ఉచిత యోగా శిక్షణకు ఆహ్వానం

శ్రీకాకుళం: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూమ్ వీడియో(ఆన్‌లైన్) మాధ్యమంగా 14 రోజుల ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల వారు సంప్రదించాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ వారణాసి సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. తరగతుల్లో చేరాలనుకునేవారు హెచ్‌టీటీపీఎస్/టి.ఎల్‌వై బై సెవెన్-ఎస్ఎన్ లింక్‌ను ఉపయోగించాలని, పూర్తి వివరాలకు 80965 53331 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

నేడు జి.సిగడాంలో గడప గడపకు మన ప్రభుత్వం

జి.సిగడాం: జి.సిగడాం గ్రామ సచివాలయం పరిధిలో గురువారం ఉదయం 6 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ మీసాల సత్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

18 మందిపై బైండోవర్ నమోదు

గార: మేజర్ పంచాయతీ శ్రీకూర్మం పరిధిలోని నగిరెడ్లపేటలో ఇరువర్గాల మధ్య జరిగిన కొట్లాటలో 18 మందిపై బుధవారం బైండోవర్ కేసు నమోదైంది. నగిరెడ్ల తాతారావు, దుంప సూర్యనారాయణ దగ్గర బంధువులు. ఇరు వర్గాల మధ్య మంగళవారం జరిగిన కొట్లాటలో ఐదుగురికి గాయాలయ్యాయి. వీరిలో నగిరెడ్డి కృష్ణమూర్తి జెమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. కొట్లాట ఘటనకు సంబంధించి 18 మందిపై రూ.రెండు లక్షల చొప్పున బైండోవర్ కేసును తహశీల్దార్ జెన్ని రామారావు ఆధ్వర్యంలో నమోదు చేశారు. ఇరుపక్షాలపై కేసు నమోదు చేశామని, గ్రామస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించామని ఎస్ఐ ఎస్.కామేశ్వరరావు తెలిపారు.

అంగన్‌వాడీ నియామక పత్రాలు అందజేత



నియమాక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: నూతనంగా నియమితులైన అంగన్‌వాడీ ఉద్యోగులు పారదర్శకంగా పని చేసి అర్హులందరికి పౌష్టికాహారం అందించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. రణస్థలం మండలం యర్రవరం పంచాయతీ కుమ్మరిపేట అంగన్‌వాడీ సహాయకురాలిగా దోడిగల్ల అప్పలనరసమ్మ, లావేరు మండలం బెజ్జిపురం-1 అంగన్‌వాడీ కార్యకర్తగా ఎన్ని కవిత, జి.సిగడాం మండలం పెంట -1 అంగన్‌వాడీ సహాయకురాలిగా సనపల గోవిందమ్మలకు నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీఓలు ఝాన్సీబాయి, డి.పాపినాయుడు, రణస్థలం జెడ్పీటీసీ టొంపల సీతారాం, వైఎస్సార్ సీపీ నాయకులు చిల్ల వెంకటరెడ్డి, గొర్లె అప్పలనాయుడు, ఇజ్జాడ వెంకటరమణ, పున్నాన అక్కలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారులో ఏటీబీ ప్రారంభం



గుడ్డ సంచుల తయారీ మెషీన్‌ను ప్రారంభిస్తున్న జేసీ, అధికారులు

- ప్లాస్టిక్ సంచులను స్వస్తిపలికి గుడ్డ సంచులను వాడుదాం
- జిల్లా ప్రజలకు పిలుపునిచ్చిన జేసీ ఎం.నవీన్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ సంచులను వీలైనంత వరకు తగ్గించి గుడ్డ సంచులను ప్రతి ఒక్కరూ వినియోగించాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ కోరారు. ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరంలో రైతుబజారులో ఏర్పాటు చేసిన ఏటీబీ(ఎనీ టైమ్ బ్యాగ్) మెషీన్‌ను జేసీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ ప్రజల జీవనశైలిలో మార్పులు తెచ్చేందుకు అనేక కార్యక్రమాలు జిల్లాలో చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించేందుకు ఏటీబీని ప్రారంభించామని చెప్పారు. ఈ మెషీన్ ద్వారా 8 కేజీల సరుకులు పట్టే గుడ్డసంచులను రూ.10 చెల్లించి పొందవచ్చన్నారు. వాస్తవ ధర రూ.20 అయినప్పటికీ కాలుష్య నియంత్రణ మండలి సబ్సిడీతో రూ.10కే అందిస్తున్నట్లు వివరించారు. రూ.10 నోటు, రెండు రూ.5 నాణేలు లేదా ఫోన్‌పే ద్వారా సంచులు పొందేలా రూపకల్పన చేశామని తెలిపారు. ఒకేసారి కాకుండా మరలా వినియోగించుకునేందుకు వీలుగా గుడ్డసంచి ఉంటుందన్నారు. ఇటువంటి మెషీన్లను సుమారు 15 చోట్ల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు. ప్లాస్టిక్ కవర్లను వీలైనంత వరకు తగ్గించి గుడ్డ సంచులను వినియోగించడం ద్వారా కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.శంకర్ నాయక్, సహాయ ఇంజినీర్ బి.కరుణశ్రీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, అర్బన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యు.వి.వెంకటరావు, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి కె.బి.ఎం.సింగ్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు కైలాసరావు, రైతుబజార్ ఎస్టేట్ అధికారి కె.రాజశేఖర్, సంఘ సేవకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ మంత్రి వెంకటస్వామి, విక్రయ, కొనుగోలుదారులు పాల్గొన్నారు.

ఆదిత్యుని సన్నిధిలో కపిలానందేంద్ర స్వామిజీ



ఆలయంలో కపిలానందేంద్ర స్వామీజీ, పక్కనే పోలుమహంతి

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని చత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్‌కు చెందిన కపిలానందేంద్ర స్వామీజీ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికార సిబ్బంది ఆయనను గౌరవంగా స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆదిత్యుని దర్శనం ఎంతో బాగుందని, పూజా విధానం చాలా విశేషమైనవన్నారు. ఆయన వెంట రాష్ట్ర శిష్ట కరణాల సంఘ అధ్యక్షుడు పోలుమహంతి ఉమామహేశ్వరరావు తదితరులున్నారు.

ఈదురుగాలుల బీభత్సం



సారవకోట మండలంలో బుధవారం రాత్రి ఈదురుగాలుల బీభత్సంతో నాలుగు విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి. వెంకటాపురం, నౌతళ సమీపంలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగినట్లు విద్యుత్ శాఖ సిబ్బంది గుర్తించారు. మామిడి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

-సారవకోట

వ్యాక్సినేషన్‌తో వ్యాధుల నివారణ



వ్యాక్సిన్లు వేస్తున్న వైద్య సిబ్బంది

లావేరు: వ్యాక్సినేషన్‌తో వ్యాధులు రాకుండా నివారించవచ్చునని లావేరు పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ మణిభూషణ్ అన్నారు. లావేరు పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో బుధవారం గర్భిణులకు, పిల్లలకు సచివాలయాల ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారు. పిల్లలకు డిఫ్తీరియా, పోలియో, తట్టు, చికెన్‌పాక్స్ వంటి వ్యాధులు రాకుండా వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు.

ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్‌గా రాధాకృష్ణ

పాతపట్నం: మెళియాపుట్టి ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఎం.రాధాకృష్ణ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈయన పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ఎం.వసంతరావు పార్వతీపురం మాన్యం జిల్లా పి.కొనవసల ఏకలవ్య పాఠశాలకు బదిలీపై వెళ్లారు. రాధాకృష్ణకు పాఠశాల సిబ్బంది అభినందించారు.

స్పందనకు వందనం



చెరువు గర్భంలో ఆక్రమణలను తొలగిస్తున్న అధికారులు

- 25 ఎకరాల్లో ఆక్రమణల తొలిగింపు
- ఆనందంలో రైతులు

జి.సిగడాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమం మంచి ఫలితాలనిస్తోంది. సాగునీటి కాలువలో ఆక్రమణలపై ఫిర్యాదు చేసిన కొద్దిరోజుల్లోనే అధికారులు చర్యలకు ఉపక్రమించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జి.సిగడాం మండలం సీతంపేట పంచాయతీ పరిధిలోని శాలవాని చెరువు సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో ఉండేది. ఇందులో సుమారు 25 ఎకరాలను కొందరు ఆక్రమించుకున్నారు. కొంతమంది పొలాలుగా మార్చగా, మరికొంతమంది పాకలు వేసుకున్నారు. ఆక్రమణ వల్ల చెరువులో నీరు అరకొరగా చేరుతోంది. దీంతో సీతంపేట గ్రామస్తులు, ఆయకట్టు రైతులు ఇటీవల కలెక్టరేట్ స్పందనలో ఫిర్యాదు చేశారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఆర్ఐ రామచంద్రరావు, సర్వేయర్ కృష్ణారావులతోపాటు సుమారు 40 మంది రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, వీఆర్ఓలు, వీఆర్ఏలు కలిసి మూడు రోజులుగా చెరువులో ఆక్రమణలు తొలగిస్తున్నారు. యంత్రాల ద్వారా పాకలు, పొలాల గట్లను తొలగిస్తున్నారు.

ఆక్రమిస్తే చర్యలు తప్పవు



ప్రభుత్వ భూములు, సాగునీరు చెరువులు, కాలువల్లో ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాగునీటి చెరువులో ఆక్రమణలను తొలిగించాం. ఆయకట్టు రైతులు, గ్రామస్తులు సహకరిస్తే మిగిలిన వాటిని శరవేగంతో తొలగిస్తాం.

– పప్పల వేణుగోపాలరావు, తహసీల్దార్, జి.సిగడాం

ఒడిశా రైలు ప్రమాద మృతులకు నివాళి



మొక్కలు నాటుతున్న కమిషనర్ ఓబులేసు, జేసీఐ సభ్యులు

శ్రీకాకుళం: ఒడిశా రైలు ప్రమాద మృతులకు జేసీఐ శ్రీకాకుళం సన్ రైజర్స్ ఆధ్వర్యంలో బుధవారం నివాళులు అర్పించారు. బాధితులకు గుర్తుగా రోటరీ క్లబ్, యువ టూరిజం క్లబ్, ఆర్ట్స్ కాలేజీ, గీతా శ్రీకాంత్ ఫౌండేషన్‌లు సంయుక్తంగా పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీ ఖాళీ స్థలంలో 277 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ ఒక్కొక్క మొక్కను ఒక్కొక్క విద్యార్థి పెంచేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ శంకర్‌నాయక్ మాట్లాడుతూ ఒడిశా రైలు ప్రమాద ఘటన ప్రతిఒక్కరి మనసు కలచి వేసిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేఖ, డాక్టర్ గీతా శ్రీకాంత్, జేసీఐ అధ్యక్షుడు డాక్టర్ వినోద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామ్మూర్తి, నారాయణ, రామకృష్ణ, బరాటం శ్రీనివాస్, దూసి సంతోష్, దామోదర్, ప్రవీణ్, జగదీష్, రాము, శ్రవణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తంగివానిపేటలో అభివృద్ధి పనులు ప్రారంభం



మంచినీటి పైపులైన్లను ప్రారంభిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని తంగివానిపేటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు బుధవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. తాగునీరు, విద్యుత్ సమస్యతో కొన్నేళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామస్తులు యువనేత దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన ఎలక్ట్రికల్ ఏఈతో మాట్లాడి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా రూ.2.50 లక్షలతో వాటర్ పైపులైన్లకు వాల్స్ ఏర్పాటు చేయడంతో తాగునీటి సమస్య పరిష్కారమైంది. కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ముగిసిన ఆలయ ప్రతిష్ఠాపనోత్సవం





కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు, (ఇన్‌సెట్‌లో) అభయాంజనేయ స్వామి

జి.సిగడాం: మండలంలోని పాతపెంట గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా వేదపండితుల సమక్షంలో సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్తకర్త భమిడిపాటి లక్ష్మినారాయణ(బొబ్బిలి స్వామి), కమిటీ సభ్యులు, పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.